## క్లుప్తంగా

### సామూహిక కుంకుమపూజలు


కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో త్రిరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం సామూహిక కుంకుమపూజలు, శ్రీఆంజనేయ మూలమంత్ర మన్యుసూక్త సహిత సంక్షేపసుందరకాండ హోమం, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నాగళ్ల ప్రసాద్, చల్లగుండ్ల కృష్ణయ్య, బొంతు మాధవరావు, కొప్పుల రజిని, రాజ్యం, లత, ఉమా, ఉషా, శ్రీదేవి, కళావతి, భక్తులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు దుస్తులు పంపిణీ

మధిర: మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో కొనసాగుతున్న మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు ద్వారా సేకరించిన దుస్తులను ఆదివారం నిరుపేదలకు పంపిణీ చేశారు. ఇళ్లల్లో అదనంగా ఉన్న పాత దుస్తులను ప్రముఖ సామాజిక సేవకులు, కళాకారుడు లంకా కొండయ్య దాతలు నుంచి సేకరించి నిర్వహించిన దుస్తులను పేదలకు అందజేశారు. చారుగుండ్ల శ్రీనివాసరావు, టీవీ రెడ్డి, పబ్బతి జగదీష్, మేడేపల్లి నాగేశ్వరరావు, రమేష్ తదితర దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### పదేళ్లయినా నెరవేరని ఆకాంక్షలు


మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో లోపం ఉందని నిరుద్యోగులు, కార్మికులు పేదలకు గత పదేళ్లలో ఒరిగిందేమీ లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీ గండగలపాడులో నిర్వహించిన స్టడీ సర్కిల్‌లో ఆయన మాట్లాడారు. ఉద్యమం నాటి ప్రధాన అంశాలైన ఉద్యోగ, ఉపాధి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొంతు సమత, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, పారుపల్లి చంద్రశేఖరబాబు, అమరేంద్ర, నరసింహారావు, విద్యా సాగర్, కృష్ణ, రవి, మురళి, రామయ్య, మోతి,ప్రేమ్, నాగరాజు పాల్గొన్నారు.

### గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

ఏన్కూరు: మండలంలోని తూతకలింగన్నపేటలో ఆదివారం యాదవుల ఆధ్వర్యంలో గ్రామదేవతలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని మేళతాళాలతో గ్రామంలో ఊరేగింపుగా గ్రామదేవతల వద్దకు వచ్చి అక్కడి బోనాలు సమర్పించి పూజలు చేశబూరు. ఈ కార్యక్రమలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### విద్యార్థినికి అభినందనలు

చింతకాని: మండలంలోని మత్కేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదివిన విద్యార్థిని తిరుపతి విజయశ్రీని పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం అభినందించారు. ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశపరీక్షలో విజయశ్రీ సీటు సాధించింది. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బాబు సాహెబ్, లక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

### నిత్యావసరాలు పంపిణీ

చింతకాని: మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తల్లాడ మల్లయ్య కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నాగుబండి వెంకటనారాయణ మాట్లాడారు. మల్లయ్య కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేసిన ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు, కోశాధికారి దుర్గాశంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వైద్యురాలు మృతి


లక్ష్మీనరసమ్మ (ఫైల్)

మధిర: మధిర పట్టణానికి చెందిన భార్గవి నర్సింగ్ హోమ్ నిర్వాహకురాలు డాక్టర్ లక్ష్మీ నరసమ్మ(85) ఆదివారం మృతి చెందారు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆమె సుమారు 40 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఆమె మృతదేహాన్ని డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళి అర్పించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



సత్తుపల్లిటౌన్: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్, జడ్జీలు, న్యాయవాదులు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల ఎదుట జాతీయ జెండాను అధికారులు, నాయకులు ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఉద్యమకారులు, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి.. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మధిర: జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న జడ్జి కార్తీక్ రెడ్డి


వైరా: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్


బోనకల్: తహసీల్‌లో..


తల్లాడ తహసీల్‌లో..


సత్తుపల్లిటౌన్: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి


సత్తుపల్లి: అమరవీరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్, బీఆర్ఎస్ నాయకులు


చింతకాని: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ పూర్ణయ్య


కల్లూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ రాజేందర్


కారేపల్లి: సొసైటీ కార్యాలయంలో..


ఏన్కూరు: తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు


సత్తుపల్లిరూరల్: గంగారం 15వ బెటాలియన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కమాండెంట్ పి.వెంకటరాములు


ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై నరేష్


పెనుబల్లి: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ప్రతాప్


వేంసూరు: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


కల్లూరురూరల్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సాంబశివుడు


వైరారూరల్: జెండాకు గౌరవ వందనం చేస్తున్న దృశ్యం


ఎర్రుపాలెంలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ ఉషాశారద


కొణిజర్ల: తహసీల్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ హుస్సేన్

## ఏపీ ఫలితాలపై జోరుగా బెట్టింగులు

- రూ.లక్షల్లో పందాలు
- కూటమి తరుపున

వందెం కాసిన వారి గుండెల్లో గుబులు

కొణిజర్ల: ప్రస్తుతం తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు గానీ.. దేశ వ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల గురించి గానీ ఎవరూ చర్చించుకోవడం లేదు. ఏ ఇద్దరు కలిసినా ఆంధ్రా పరిస్థితి ఏంటి. ఎవరు గెలుస్తారంటావు. కూటమికే అవకాశం ఉందంటున్నారుగా, జగన్మోహన్‌రెడ్డి మళ్లీ గెలుస్తాడు ఇవే మాటలు వినిపిస్తున్నాయి. కొణిజర్ల మండలలో ఏపీ ఫలితాలపై బెట్టింగులు జోరుగా నడుస్తున్నాయి. బెట్టింగు రాయుళ్లు అంతా తమకు తెలిసిన మధ్యవర్తుల వద్ద డబ్బులు ఉంచి అగ్రిమెంట్లు రాసుకుంటున్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ఇతరులు కూటమే గెలుస్తుందని ఘంటా పథంగా చెబుతూ బెట్టింగు పెడుతుంటే.. ఇతర సామాజిక వర్గాల వారు వైఎస్ఆర్‌సీపీ గెలుస్తుందని బెట్టింగులు కడుతున్నారు. రూ.10 వేల నుంచి రూ.2 లక్షల వరకు బెట్టింగులు పెట్టుకున్నట్లు సమాచారం. ఒక్క కొణిజర్ల మండలంలోనే దాదాపు 3 కోట్లకు పైగా బెట్టింగులు కాసినట్లు తెలుస్తుంది. పిఠాపురంలో పవన్‌కల్యాణ్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు వల్లభనేని వంశీ, కొడాలి నాని గెలుపోటములపై కూడా భారీగా బెట్టింగులు కట్టారు. ఈ నెల 4న వచ్చే ఫలితాల్లో ఎవరి ముఖంలో నవ్వు మిగులుతుందో, ఎవరు దుఃఖంలో మిగిలి పోతారో తెలుస్తుంది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చింతకాని: మండల పరిధిలోని గాంధీనగర్‌కాలనీ, బొప్పారం గ్రామాలకు సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎర్రుపాలెం: నేడు మండలంలోని వెంకటాపురం, ఎర్రుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా అయ్యే 33 కేవీ విద్యుత్ లైన్లకు కరెంట్ ఉండదని మధిర ఏడీఈ ఎం.అనురాధ, స్థానిక ఏఈ జి.అనూష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆట.. భవితకు బాట

**ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం**

- షటిల్, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో శిక్షణ
- తర్ఫీదు తీసుకున్న 115 మంది పిల్లలు


కల్లూరు మినీ స్టేడియంలో షటిల్ ఆడుతున్న విద్యార్థులు

కల్లూరు: క్రీడల్లో బాల, బాలికలకు నైపుణ్యం పెంపొందించేదుకు జిల్లా యువజన క్రీడాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా శిక్షణ శిబిరాల్లో 115 మంది బాల, బాలికలు శిక్షణ పొందారు. కల్లూరు మండల కేంద్రంలో గత నెల రోజు లుగా బాల, బాలికలకు నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ శిక్షణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ, కల్లూరు మినీ స్టేడియాల్లో.. కబడ్డీ, వాలీబాల్, షటిల్, అథ్లెటిక్స్ తదితర క్రీడాంశాల్లో కొనసాగింది. బాల, బాలికలకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. అథ్లెటిక్స్‌లో 22 మంది, షటిల్‌లో 31 మంది, వాలీబాల్‌లో 31 మంది, కబడ్డీలో 31 మంది శిక్షణ పొందారు. వారిలో నైపుణ్యం కనబరచిన వారిని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు పంపిచడం జరుగుతుందని ఉపాధ్యాయుడు పసుపేలేటి వీరరాఘవయ్య పేర్కొన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధిశాఖాధికారి తంబూరు సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో.. కల్లూరు మినీ స్టేడియం ఇన్‌చార్జ్ పసుపులేటి వీరరాఘవయ్య, శిక్షకులు కంద్రాతి రాధాకృష్ణ, టి.గౌతమ్‌రెడ్డి, మామిడాల వెంకటేశ్వరరావు, నంద్యాల గోపాలరావు పిల్లలకు శిక్షణ అందించడంలో సహాయ పడ్డారు.

### పోటీల్లో పాల్గొంటున్నా..



నేను ప్రస్తుతం తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్, హకీమ్‌పేటలో 8వ తరగతి చదువుతున్నాను. కల్లూరులో జరిగే వేసవి శిక్షణలో అథ్లెటిక్స్‌లో పాల్గొన్నాను. కొత్తగూడెం స్టేట్ మీట్‌లో జరిగిన 600 మీటర్ల పరుగు పందెంలో 4వ స్థానం, గత ఏడాది ఖమ్మం స్టేట్ మీట్‌లో 300 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాను.

– ధర్మసోత్ అనిల్‌కుమార్, రంగమ్మ బంజర

### వాలీబాల్‌లో శిక్షణ తీసుకున్నా..



నేను కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను. వేసవి ఉచిత శిక్షణలో వాలీబాల్‌లో శిక్షణ పొందుతున్నాను. ఇప్పటికే జిల్లాస్థాయిలో మూడుసార్లు గెలిచి మహబూబ్‌నగర్ స్టేట్‌మీట్‌కు వెళ్లాను. ఈ వేసవి క్రీడా శిక్షణ వాలీబాల్ ఆటలో మెళుకువలు నేర్చుకున్నాను.

– వద్దాణపు లావణ్య, కల్లూరు

### కార్మిక పక్షపాతి పర్సా


పర్సా సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

కొణిజర్ల: కార్మిక పక్షపాతి కార్మిక సమస్యలకే అనునిత్యం పరిశ్రమించిన నాయకుడు పర్సా సత్యనారాయణ అని సీపీఎం నాయకులు కొనియాడారు. పర్సా సత్యనారాయణ శత జయంతి వేడుకలు కొణిజర్ల సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సా సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తాళ్లపల్లి కృష్ణ, కొప్పుల కృష్ణయ్య, షేక్ రంజాన్, మోత్కూరి వెంకటేశ్వరరావు, తాతా వెంకయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు జోనెబోయిన అంజయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి విజయ పాల్గొన్నారు.

### సదాశివునిపాలెం జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో..


విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం కృష్ణకుమారి

సత్తుపల్లిరూరల్: మండలంలోని సదాశివునిపాలెం జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో.. జరిగిన వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో గెలిచిన బాల, బాలికలకు ఆ పాఠశాల హెచ్ఎం కృష్ణకుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు చీకటి శ్రీదేవి, మహుమతులు అందించారు. ఈ క్రీడల్లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కొణిజర్ల: చారిత్రిక నేపథ్యం ఉన్న జనగామ జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని తనికెళ్లలో అన్నారపు రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పీడిత అణగారిన వర్గాల వారు సబ్బండ కులాలను ఏకం చేసి నిజామ్ రజాకార్లను ఎదిరించి పోరాడిన ధీర వనిత ఐలమ్మ అన్నారు. జనగామ జిల్లాలో చాకలి ఐలమ్మ మూలాలు ఉండటం వల్ల ఆ జిల్లాకు ఆమె పేరు పెట్టాలన్నారు. రజక వృత్తిదారులకు ప్రతి సొసైటీకి రూ.30 లక్షల రుణం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అన్నారపు కోటేశ్వరరావు, నరసింహారావు, కనగంటి మురళి, రవితేజ, అశోక్, కృష్ణ ప్రసాద్, కొత్తపల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## టీవీ చౌదరి ఆశయం కోసం పోరాడుదాం


సత్తుపల్లి: టీవీ చౌదరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దండు ఆదినారాయణ

సత్తుపల్లి/కొణిజర్ల: నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతం కోసం తుదిశ్వాస విడిచేవరకు పోరాడిన టీవీ చౌదరి ఆశయ సాధనకోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ, సీపీఐ నాయకులు పెద్దమళ్ల సత్యనారాయణ, కొణపర్తి విష్ణుమూర్తి తెలిపారు. సత్తుపల్లి, కొణిజర్లలోని తనికెళ్లలో ఆదివారం టీవీ చౌదరి వర్ధంతి నిర్వహించారు. రైతు సంఘం నాయకుడిగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని చౌదరి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కొణిజర్లలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో పలువురు నాయకులు చౌదరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పెద్దమళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో పెద్దమళ్ల రత్తమయ్య, బానోత్ రామయ్య, పొట్లపల్లి సరవయ్య, పెద్దమళ్ల అంజయ్య, లింగమూర్తి, గోపాలరావు, రంజాన్, ఏవీ ఆర్ గడల శ్రీనివాసరావు, సత్తుపల్లిలో.. తడికమళ్ల యోబు, నిమ్మటూరి రామకృష్ణ, ప్రభాకర్, ప్రసాద్, విష్ణు, సత్యనారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువ


మర్లపాడు వద్ద బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలు

వేంసూరు: బేతుపల్లి చెరువు నుంచి వేంసూరు మండలంలోని 56 చెరువులకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువ పూడికతీత పనులుపై అధికారులు దృష్టి సారించకపోవడంతో కాలువలో జమ్మి, వివిధ రకాల పిచ్చి మెక్కలతో నిండి నీరు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. వేసవిలో కాలువ పూడిక తీతపై మాత్రం అధికారలు దృష్టి సారించడం లేదు. వర్షకాలం సీజన్‌లో నీరు విడుదల చేస్తే పిచ్చి మొక్కలతో నిండి ఉన్న కాలువ ద్వారా తమ చెరువులు నీరు చేరుతుందో లేదోనని ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన ఐబీ అధికారులు స్పందించి సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.